https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12 ఆదివారం సెప్టెంబర్ 10 2023 https://vijayamdaily.com






# ఖమ్మంలో కాంగీ 'రేస్'కు ఎవరు..?







## కాంగ్రెస్‌లో 'సీట్' ఆట

- ఆశీస్తున్నది 10మంది..రేసులో 'ఆ ఇద్దరు'
- పదేళ్లుగా పార్టీని నమ్మిన జావిద్..
- పొంగులేటిని నమ్మిన మువ్వా
- తుమ్మల అయితే బెటర్ అంటున్న అనుచరులు
- ఆయోమయంలో పొంగులేటి
- అంతర్మథనంలో పార్టీ శ్రేణులు
- ఖమ్మం బరిలో ఎవరు..?

2లో..

ఖమ్మం కాంగ్రెస్‌లో కలవరం మొదలైందా..? సీటు కోసం నేతలు కుస్తిపడుతున్నారా..? నేతల అండతో దూకుడు పెంచారా..? సమయం దగ్గర పడుతుండటంతో ఎన్నికల ప్రచారం ప్రారంభించారా..? అశావాహులు దస బార్ అయితే.. రేసులో ఉన్నది ఆ ఇద్దరేనా..? అందులో బరిలో నిలిచేదేవ్వరు..? గెలిచేదేవ్వరు..? మంత్రిని ఢీకొట్టేదేవ్వరు..? అగ్రనేతల సంగతేంటి..? ఖమ్మం సీటుపై కాంగీ'రేస్' పై విజయంప్రతినిధి అందిస్తున్న పొలిటికల్ స్టోరీ మీకోసం..

# ఖమ్మం బిడ్డను.. భూమి పుత్రుడను

- ఖమ్మంను అభివృద్ది పరచడమే లక్ష్యం
- నాకు ఖమ్మం పై బాధ్యత ఉంది
- ఖమ్మంకు ఐకాన్ లకారం పార్క్
- 54వ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నగరంలోని 54వ డివిజన్ వీడీవోస్ కాలనిలో వైద్యులు శ్రీరాం అధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.. గతంలో ఇక్కడ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు.. ప్రజల కష్టాలు చెప్పుకోవడానికి కూడా సరైన వ్యవస్థ ఉండేది కాదని అన్నారు. ఎక్కువ శాతం నీళ్లతో రాజకీయం చేసే పరిస్థితి ఉండేది.. రెండు రోజుల పాటు స్నానాలు చేయని ఘటనలు లేకపోలేదన్నారు. ఇక్కడ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను ఎర్పాటు చేశామని, ఇంత అద్భుత మార్కెట్ ప్రజల సౌకర్యార్థం నిర్మించామని అన్నారు. ఇదే మార్కెట్ ను మంత్రి కేటిఆర్ అసెంబ్లీలో చూపించారని తెలిపారు. అంతటి ఘనత మన మార్కెట్ కు ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి గల్లికి రోడ్లు వేసినం. మట్టి రోడ్లు లేకుండా చేసినం. ఖమ్మం ను ప్రతి పౌరుడు గర్వపడేలా చేశామని ధీమాగా చెప్పారు.

మిగతా 5లో..



# 16వేల పోడు పట్టాలిచ్చిన మొగోడేవ్వరైనా ఉన్నారా..?

- సీఎం కేసీఆర్ ఇచ్చిండు..
- 60ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏం చేసింది
- వరదలోస్తే ఒక్క ప్రాణం పోకుండా కాపాడినం
- చాతిలోతు నీళ్లలో ఉండి రక్షించినం.. అప్పుడు మీరెక్కడున్నరు
- పినపాకను అభివృద్ధి చేసింది మేం కాదా..? మీరేం చేసింద్రు
- పినపాకలో రూ.35.40 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ

(మణుగూరు-విజయం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు 16వేల మందికి పోడు భూములు పట్టాలు ఇచ్చినం.. కేసీఆర్ ఇచ్చారు.. మేం పంచినం.. ఇన్ని వేల పట్టాలిచ్చిన మొగుడేవ్వరైనా ఉన్నారా.?

# ఖమ్మంలో కాంగీ'రేస్'కు ఎవరు..?

**(మొదటిపేజీ తరువాయి..)**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం కాంగ్రెస్‌లో కలవరం మొదలైనట్లు కనిపిస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుపే లక్ష్యంగా అడుగులేస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఆయా నియోజకవర్గంలో బరిలో నిలిచేందుకు ఆశావాహులు సర్వం సిద్దమవుతున్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే బలమైన ప్రత్యర్థిగా ఉన్న రాష్ట్ర రావాణాశాఖ మంత్రి ఖమ్మం నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండటంతో ఆ నియోజకవర్గానికి కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు కీలక నాయకులు వెనకడుగు వేస్తున్నట్లు కనిపిస్తోంది.. ఖమ్మం నియోజకవర్గంలో ప్రజల్లోకి వెళ్తున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను ఢీకొట్టే నాయకుడు లేడనే ప్రచారం జరుగుతుంది. ఆయన్ను ఢీకొట్టాలంటే కచ్చితంగా బలమైన నాయకుడు కావాలనే ఆలోచనతో ఖమ్మం ప్రజలు ఉన్నారు.. కానీ ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఆ బలమైన నాయకుడేవ్వరు..? అనేది అర్థం కానీ పరిస్థితి అయింది. జనబలం కల్గిన నాయకులు ఇప్పటికే కొందరు పార్టీలో చేరినప్పటికి వారు ఇతర నియోజకవర్గాలు చూసుకుంటున్నారు.. ఖమ్మం వైపు చూసే పరిస్థితి కనిపించడం లేదు.. దీంతో ఖమ్మం కాంగీ రేసు కు బరిలో ఎవరు..? అనే సందేహం ప్రజల్లో నెలకొంది. ఈ ప్రశ్నకు సమాధానమిచ్చే పరిస్థితుల్లో కానీ, ఆ పరిస్థితి రాకుండా చేసే పరిస్థితి కాంగ్రెస్ నేతలు కల్పించడం లేదు..

### ఆశావాహులు దస్ బార్.. రేసులో ఆ 'ఇద్దరు'

ఖమ్మం నియోజకవర్గం నుంచి రాబోయే ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు దస్ బార్ అన్నట్లుగా పదిమంది దరఖాస్తులు చేసుకున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పరుచూరి మురళీ క్రిష్ణ, డాక్టర్ లోకేష్ యాదవ్ గంగదేవుల, మానుకొండ రాధాకిషోర్, షేక్ చోటాబాబు, నున్నా రామక్రిష్ణ, పుచ్చకాయల వీరభద్రం, మువ్వా విజయ్ బాబు, మహ్మద్ జావిద్ లు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక్కరే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కాగా, మువ్వా విజయ్ బాబు, నున్నా రామక్రిష్ణ, మానుకొండ రాధాకిషోర్, పరుచూరి మురళీ క్రిష్ణ లు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు. అలాగే మహ్మద్ జావిద్, చోటాబాబా లు ముస్లీం, మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన వారు కాగా, పుచ్చకాలయ వీరభద్రం, డాక్టర్ లోకేష్ యాదవ్ లు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు. అయితే మొత్తం 10 మంది దరఖాస్తులు చేసుకుంటే అందులో కేవలం ఇద్దరు పేర్లు మాత్రమే బయట ప్రచారం జరుగుతుంది. పదేళ్లుగా పార్టీని నడిపించుకుంటూ, కార్యకర్తలకు అండగా ఉంటూ ఖమ్మం టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్న మహ్మద్ జావిద్, అలాగే మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు పేర్లు మాత్రమే వినిపిస్తున్నాయి. మహ్మద్ జావిద్ కు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అండదండలు ఉండగా, మువ్వా విజయ్ బాబుకు పొంగులేటి అండ ఉంది. పొంగులేటి కోరిక మేరకు మువ్వా విజయ్ బాబు ఖమ్మం నియోజకవర్గానికి దరఖాస్తు చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది.

### ప్రచారం షూరు చేసిన ఆ ఇద్దరు నేతలు

ఖమ్మం నియోజకవర్గంలో పోట చేసే యోచనలో ఉన్న మహ్మద్ జావిద్, మువ్వా విజయ్ బాబు లు రంగంలోకి దిగారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇద్దరు వేరువేరుగా, అప్పుడుప్పుడు కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారు. మహ్మద్ జావిద్ గత మూడేళ్ల నుంచే భారత్ జోడో యాత్ర, వాడవాడకు కాంగ్రెస్, డివిజన్లలో కాంగ్రెస్ యాత్ర, ఇంటింటా ప్రచారం, వాకర్స్ తో కాంగ్రెస్ మాట ముచ్చట, ముస్లీంలతో అలయ్ బలయ్ లాంటి అనేక కార్యక్రమాల ద్వారా పట్టణంలో, రఘునాథపాలెం మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అన్ని వార్డుల్లో పాదయాత్ర చేశారు. ప్రజల్లోకి వెళ్లారు. ముఖ్యంగా ముస్లీం మైనార్టీల అండ జావిద్ కు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.. అలాగే మువ్వా విజయ్ బాబు గత మూడు రోజులుగా ఖమ్మం నగరంలో వాడవాడకు కాంగ్రెస్ ప్రచారం ప్రారంభించారు. ఇద్దరు నాయకులు నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఏం చేస్తుంది, బీఆర్ఎస్ ప్రజలకు ఏం చేసిందనే విషయాలను ప్రజల్లోకి తీసుకెళు న్నారు. అయితే ఈ ఇద్దరు మంత్రిని ఢీకొట్టగలరా.? అంటే.. సమాధానం ప్రశ్నార్థికమే..?

### ఆ ఇద్దరు నేతల సంగతేంటి..?

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనబలం, రాజకీయ బలం కల్గిన ఇద్దరు నేతలు అధికార పార్టీని కాదని కాంగ్రెస్ పార్టీ వైపు వస్తున్నారు. ఇప్పటికే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా, అతి కొద్ది రోజుల్లోనే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు చెబుతున్నారు. అయితే ఈ ఇద్దరు నేతలు మంత్రిని ఢీకొట్టే విషయంలో ముందుంటారనేది ప్రజల అకాంక్ష. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లేదంటే తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గంలో పోటీ చేస్తే మంత్రిని ఓడించే అవకాశం ఉంటుందని, లేదంటే ఖమ్మంలో బలపడిన పువ్వాడ ను ఓడించడం కష్టమని ప్రజలు చెబుతున్నారు. కానీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాత్రం మూడు జనరల్ సీటులో దరకాస్తు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలనే కన్ఫ్యూజన్ లోకి నెట్టేశారు. ఆయనకు ఇష్టమైన నియోజకవర్గం ఏదైనా ఉందంటే అది కూడా చెప్పే పరిస్థితి లేదు. మూడు నియోజకవర్గాలో ముమ్మరంగా కార్యక్రమాలు చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అయితే కొత్తగూడెం లేదంటే పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అనుచరులు కూడా అదే చెబుతున్నట్లు సమాచారం. ఇక పీసీసీ విషయానికి వస్తే ఎన్నికల ప్రచార కో చైర్మన్ గా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నుంచి పోటీ చేసి ఉమ్మడి జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారంలో పాల్గొంటే పాలేరుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా, రాష్ట్రంలో మరికొన్ని నియోజకవర్గాలను గెలుచుకునే అవకాశం ఉంటుందని పార్టీ భావిస్తోంది. అంతే కాకుండా పొంగులేటి అనుచరులు కూడా అదే విషయాన్ని చెబుతునట్లు సమాచారం. ఖమ్మంలో పోటీ చేసి టెన్షన్ పడేదాని కంటే పాలేరు లేదా కొత్తగూడెం వెళ్తేనే బాగుంటుందని చెప్పినట్లు తెలుస్తోంది. ఇక తుమ్మల నాగేశ్వరరావును కూడా ఖమ్మం నియోజకవర్గంలో పోటీ చేస్తే మంత్రిని ఓడించే అవకాశం ఉంటుందని అందరు భావిస్తున్నారు. కానీ తుమ్మల నాగేశ్వరరావు మాత్రం ఓడిన చోటే గెలవాలనే పట్టుదలతో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ సారి పాలేరు నుంచి పోటీ చేసి గెలవాలనే లక్ష్యంతో ఉన్నట్లుగా తెలుస్తోంది.. కానీ ఆయన సామాజిక వర్గ నాయకులు, కొందరు విశ్లేషకులు పాలేరు కాకుండా ఖమ్మంలో పోటీ చేస్తే ఖమ్మంతో పాటు పాలేరు ను కూడా గెలిపించే అవకాశం ఉంటుందని సలహాలు ఇస్తున్నట్లుగా తెలుస్తోంది. కానీ తుమ్మల ముమ్మాటికి పాలేరు టిక్కెట్ ను మాత్రమే కాంగ్రెస్ అధిష్టానాన్ని అడుగుతన్నట్లు సమాచారం. ఇక అతి త్వరలో పార్టీలో చేరబోతున్న వైఎస్ షర్మిళ కూడా పాలేరు నియోజకవర్గంపై కన్నేశారు. ఆమె ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన విషయం కూడా పాఠకులకు తెలిసిందే. అయితే అతిరథమహారాజులు అందరు పాలేరు నియోజకవర్గాన్ని వెంచుకుంటే, మరీ ఖమ్మంలో పోటీ చేసేదేవ్వరు..? మంత్రిని ఢీకొట్టేదేవ్వరు..? కాంగ్రెస్ ను గెలిపించేదేవ్వరు..? అంటూ రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తే ఖమ్మం నియోజకవర్గానికి ముస్లీం, మైనార్టీ నుంచి మహ్మద్ జావిద్ వైపు అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది.. మరీ ప్రజల అభిష్ఠం మేరకు నాయకులు పోటీ చేస్తారా..? నాయకుల స్వంత నిర్ణయాలను అమలు చేసుకుంటారా..? రాబోయే ఎన్నికల్లో తెలుస్తోంది.. చూద్దాం ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారో..?



## చంద్రబాబు అర్థరాత్రి అరెస్ట్ తప్పిదమే: తుమ్మల

### రాజకీయ కక్షలో భాగమే అంటూ తప్పు పట్టిన మాజీ మంత్రి

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

చంద్రబాబు నాయుడు అర్థరాత్రి అరెస్ట్ అప్రజాస్వామికమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తప్పుపట్టారు శనివారం ఆంధ్ర పదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ్ని అర్థరాత్రి అరెస్టు.. జరుగుతున్న పరిణామాలపై మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పందించారు. రాజ్యాంగ హక్కులను కాలారాస్తూ రాజకీయ కక్ష్య తో చంద్రబాబు పట్ల వ్యవహారించిన తీరు దుర్మార్గమని అన్నారు. పద్నాలుగేళ్ళు ముఖ్యమంత్రి గా పని చేసిన చంద్రబాబు పై అసత్యాలతో కట్టుకథలతో ఆయన ప్రతిష్ట దెబ్బతీసే కుట్ర చేశారని ఆరోపించారు. కనీస న్యాయ సూత్రాలు పాటించకుండా మాజీ ముఖ్యమంత్రి పట్ల అమర్యాదగా వ్యవహరించారని దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తున్నానని, నిజనిజాలు త్వరలో తెలుస్తాయని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# ఓ నేత.. కార్యకర్త గోస వినవా..?

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలమైన పార్టీ.. గడిచిన ఎన్నికల నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ ఎక్కడ ఆ పార్టీ తగ్గలేదు.. కమ్యూనిస్టుల బలంగా ఉన్న నాటి నుంచి తెలుగుదేశం, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాల పరిపాలన వరకు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తన హవ్వా కొనసాగించుకుంటూ వస్తూనే ఉంది. 2014 లో కొన్ని పార్టీలతో కలిసి 9 స్థానాలను గెలిచిన కాంగ్రెస్ పార్టీ, 2018లో జరిగిన ఎన్నికల్లో కూడా 9 స్థానాలను కైవసం చేసుకుంది.. అధికార పార్టీ గాలి వీస్తున్న సందర్భంలో, వన్ సైడ్ ఫలితాలు వస్తున్నప్పటికి ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడుతూనే ఉంది.. రెండు దఫాలుగా తెలుగుదేశం, రెండు దఫాలుగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పాలిస్తున్నప్పటికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ మాత్రం ఎదరలేదు..బెదరలేదు.. అనుకున్న స్థానాలను గెలిచి ఖమ్మం ఖిల్లా కాంగ్రెస్ జిల్లాగా నిలబడింది.. రాబోయే ఎన్నికల్లో కూడా అదే స్థానాన్ని నిలుపుకునేందుకు ప్రయత్నం చేస్తోందనడంలో సందేహం లేకపోవచ్చు.. అందులో భాగంగానే కాంగ్రెస్ ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నట్లు కనిపిస్తోంది.. జిల్లాలో ప్రధాన పార్టీల నుంచి నేతలను పార్టీలోకి తీసుకునేందుకు ప్రయత్నం చేస్తోంది.. జనబలం కల్గిన నాయకులతో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులను కూడా కాంగ్రెస్ వైపు లాక్కునేందుకు ప్రయత్నం చేస్తోంది.. ఎప్పుడు చూడని విధంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు అడుగు తగ్గి నేతల వద్దకు వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించడం కాంగ్రెస్ పార్టీకి మంచి పరిణామాలంటూ రాజకీయ విశ్లేషకులు సైతం మెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలక నాయకులు భట్టి విక్రమార్క, రేణుక చౌదరి, సంభాని చంద్రశేఖర్ లాంటి సీనియర్ నాయకులు కూడా అడుగు వెనక్కి తగ్గి ఇతర పార్టీలో ఉన్న అసమత్తులను నేరుగా కలిసి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఎప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి పరిణామాలు లేవు. గతంలో ఎవరైనా కాంగ్రెస్ లో చేరాలంటే, వారే నేరుగా ముఖ్యనాయకులకు ఫోన్ చేస్తే తప్ప కాంగ్రెస్ అగ్రనేతలు స్పందించేవారు కాదు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి నుంచి అడుగు వెనక్కి తగ్గి నాలుగు మెట్లు దిగి పార్టీ వైపు ఆలోచన ఉందాని తెలవగానే వెళ్లి కలిసి పార్టీలోకి ఆహ్వానించడం రాజకీయ పెనుమార్పులకు ఇదో నాంధిగానే రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ కు ఇదో మంచి శుభసూచకమే అనిపిస్తోంది..

ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వర్గపోరు ఉంటూనే ఉంటుంది.. 137 ఏళ్ల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు లేని ఊరు లేదు.. కొట్లాడని రోజు లేదు.. ఎవరో ఒక నాయకుడు ఆయా జిల్లాలో వర్గాన్ని క్రియేట్ చేసుకుని పార్టీని, పార్టీ నాయకులను తిడుతూనే ఉంటారు.. అవసరమైతే కొట్టుకుంటారు.. తన్నుకుంటారు.. బహిరంగంగానే తిట్టుకుంటారు.. కానీ ఎన్నికల నాటికి ఒక గూటిపక్షులా అందరు ఒకే దగ్గరుకు చేరుకుని కాంగ్రెస్ పార్టిని గెలిపించేందుకు ప్రయత్నం చేస్తారు.. ఇది కాంగ్రెస్ పార్టీకి సర్వసాధారణమైంది.. అంతేకాకుండా ఇది ఆ పార్టీకి బలమైంది కూడా.. వేరే పార్టీలో అలాంటి పరిస్థితి ఉండదు.



వర్గమేర్పడిందంటే ఆ నాయకుడ్ని ఓడించే వరకు పోరాటం చేస్తారు.. లేదంటే పార్టీ నుంచి వెళ్లిపోతారు.. కానీ కాంగ్రెస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలు ఎన్ని వర్గాలున్న పార్టీని మాత్రం వీడరు.. పదవుల కోసం వచ్చి పైసలు ఖర్చు పెట్టి గెలిచిన వారో, ఓడిన వారో, పదవులను అనుభవించిన వారో, పార్టీ పేరుతో సంపాధించుకున్న వారో, ఎక్కడ పార్టీ మారకపోతే దొరికిపోతామేమో అనే భయంతో ఉన్నవారో పార్టీని వీడారే తప్ప. పార్టీ జెండాను మోసిన వారు మాత్రం నేటికి ఆ జెండాను పట్టుకునే ఉన్నాడు. అది ఖమ్మం జిల్లా కాంగ్రెస్ బలం. అందుకు ఉదాహారణే గత ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీలో చేరడాన్నే చూపించుకోవచ్చు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాజీ మంత్రి జనబలం కల్గిన నేత తుమ్మల నాగేశ్వరరావుపై గెలిపించారు. పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావును సీనియర్ ఎమ్మెల్యేపై గెలిపించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మూడు సార్లు పార్టీ మారడంతో పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన జలగం వెంగళరావు కుమారుడు, తొలి తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిచిన జలగం వెంకట్రావ్ పై గెలిపించారు. ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్ సీనియర్ ఎమ్మెల్యే కోరం కనకయ్యపై గెలిపించారు. ఇలాంటి శక్తులపై వాళ్లను గెలిపించినప్పటికి పార్టీ కార్యకర్తలకు తెలియకుండా, చెప్పకుండా పార్టీ మారారు.. అయినప్పటికి వారు పార్టీని వీడి వెళ్లిపోయినప్పటికి వారితో ఒక్కరంటే ఒక్కరు పార్టీ మారకపోవడం గమనర్హం. ఇది నిజంగా కాంగ్రెస్ గొప్పతనం. వాళ్లతో పోయిన వారు ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరి, తిరిగి మళ్లీ అదే పార్టీలోకి వెళ్ళిన వారే తప్ప, కాంగ్రెస్ జెండాను పట్టుకుని నడిచే ఏ కార్యకర్త, నాయకుడు కూడా పార్టీ మారలేదంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎంత బలంగా ఉన్నాడో అర్థం చేసుకోవచ్చు. నిజంగా ఆ కార్యకర్త బుల్డోజర్ పెట్టి నెట్టిన, పదిలక్షలు ప్యాకేజీ ఇచ్చిన ఇతర పార్టీలోకి వెళ్లే అవకాశం లేకపోవచ్చు..

పదేళ్ల పాటు ప్రభుత్వం లేదు.. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.. కష్టపడి తిరిగేవారిపై నిఘా పెట్టి బెదిరింపులకు దిగుతున్నారు.. రోడ్డెక్కిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు.. అరెస్ట్ చేసి జైళ్లకు పంపిస్తున్నారు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చూస్తే భయపడే పరిస్థితి.. పార్టీ మారకపోతే మీ సంగతి చూస్తామని అనేక చోట్ల బెదిరిస్తున్నారు. అయినప్పటికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆ పార్టీని వీడకుండా కేసుల పాలైనప్పటికి జెండాను వీడకుండా ఉంటున్నారంటే ఆ పార్టీ ఎంత బలమైందో తెలుసుకోవచ్చు.. ఇంతటి కష్టసమయంలో కూడా కార్యకర్తలు పార్టీని అంటిబెట్టుకుని ఉన్నారు.. ఒక మాట చెప్పాలంటే... ఇప్పటికి ఆయా నియోజకవర్గాలో కార్యకర్తలను కాపాడే నాయకుడు లేదు. సహాయం చేసే నాయకుడు లేదు.. పేపర్ పులులు తప్ప.. కార్యకర్తను ఆదుకుందామని ఆలోచించే వారే కరువైయ్యారు. అయినప్పటికి కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలు వదలడం లేదు. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మారారు.. సరిహద్దులో సైనికుడు తుపాకి పట్టి దేశాన్ని ఎలా కాపాడుకుంటాడో.. కాంగ్రెస్ కార్యకర్త కూడా జెండా చేతబట్టి కాపాడుకుంటున్నాడనడంలో సందేహమే లేదు. కానీ కాంగ్రెస్ నాయకత్వంలో మార్పు రావడం లేదు.. మండల,గ్రామ కమిటీలు లేవు.. గ్రామస్థాయిలో నిర్మాణం లేదు.. గ్రామాల్లో బలమైన నాయకుడు లేడు. కార్యకర్తలను కాపాడే వారు లేరు.. పార్టీని నడిపించే నాయకుడ్ని తయారు చేయడం లేదు..ఏ పాటికి పార్టీ బలంగా ఉంది.. గెలుస్తాం అని చెప్పుకోవడమే తప్పు.. ఏ నాడు గ్రామాల్లో నాయకులేవ్వరు ఉన్నారు.. ఎవరు పనిచేస్తున్నారు..? కాంగ్రెస్ సర్పంచ్ ఎవరు.. ఎంపీటీసీ ఎవరు. గ్రామ శాఖలు ఉన్నాయా..?లేవా..? నూతన మండల కమిటీ ఏర్పాటు కాక ఎన్నాళ్లైంది. కార్యకర్తల బాధలేంటి అని ఆలోచించే వారే కరువైయ్యారు. మైకులు తీసుకుని ముచ్చట్లు చెప్పమంటే గుండెల్లో పాలు తీసి చేతిలో పోస్తున్నట్లు, లడ్డు తీసి నోట్లో పెట్టినట్లు మాట్లాడతారు.. ఈ పరిస్థితి నుంచి కాంగ్రెస్ మేలుకోకపోతే.. నేతల్లో మార్పులు రాకపోతే.. మండల, గ్రామస్థాయిలో పార్టీని నిర్మాణం చేయపోతే కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో మూల్యం చెల్లించక తప్పదు.. ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. మిని జమలి ఎన్నికలు వచ్చే చాన్స్ ఉంది కాబట్టి మే నెలలో ఎన్నికలు ఉండోచ్చు.. అంటే సుమారు 8నెలల సమయం ఉన్న ఈ తరుణంలో నాయకులు గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగుండదనేది జనాభిప్రాయం. మరీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం ఈ విధంగా ఆలోచిస్తుందా..? ఎప్పటి లాగే ఇప్పుడు వదిలేసి చేతులు కాల్చుకుంటుందా..? చేతులు కాలాకా ఆకులు పట్టుకుంటే ప్రయోజనమేమి ఉంటుంది.. నాయక.. మేలుకో.. కాంగ్రెస్ సైనికుడ్ని కాపాడుకో..? జై హింద్..





పెంద్ర అంజయ్య
సీనియర్ జర్నలిస్ట్,
9912963565

## నేడు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పొంగులేటి పర్యటన



**(ఖమ్మం-విజయంన్యూస్):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాలను, మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం, ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం నగరంలోని గాంధీచౌక్, బోసుబొమ్మ సెంటర్ ప్రాంతాల్లో, వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల, వైరా పట్టణంలో, కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ మండలాన్ని సందర్శించనున్నారని తెలిపారు. ఆయా మండలాలు, పట్టణాల్లోని పలు ప్రాంతాల్లో జరిగే శుభకార్యక్రమాలు, ప్రారంభోత్సవాలతో పాటు పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని పేర్కొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొంటారన్నారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు

# 'ఖమ్మం' కాంగ్రెస్‌లో జోష్..!

- సంభాని, పోట్ల, మువ్వాకు మెనిఫెస్టో కమిటీలో చోటు
- సభ్యునిగా నియమిస్తు ఏఐసీసీ ప్రకటన
- హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు







**(ఖమ్మం-విజయంన్యూస్):**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ లో జోష్ పెరిగింది.. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తరుపునా ఏర్పాటు చేస్తున్న అన్ని కమిటీలకు ఖమ్మం జిల్లాలకు పెద్దపీట వేస్తున్నారు. ఇప్పటికే సీఎల్పీ హెూదాను దక్కించుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంభాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే పోడెం వీరయ్యలకు రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షపదవులు దక్కాయి. అంతే కాకుండా పీసీసీ కమిటీల్లో రేణుక చౌదరి, పోట్ల నాగేశ్వరరావు, యడవల్లి క్రిష్ణలకు మంచి ఉన్నతమైన స్థానాలను కల్పించింది కాంగ్రెస్ పార్టీ. అలాగే పొంగులేటి రూపంలో మరో కీలక పోస్ట్ లభించింది. తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కో చైర్మన్ పదవిని దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ఆ తరువాత ఎన్నికల కమిటీలో సభ్యునిగా నియమించడం జరిగింది. ఆ తరువాత అధికార ప్రతినిధిల విషయంలో కూడా కొరివి వెంకటరత్నం, మద్ది శ్రీనివాస్ రెడ్డిలకు ఇద్దరికి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం ఎన్నికల సీజన్ లో వేసే ప్రతి కమిటీలో కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రాతినిధ్యం కలిపిస్తున్నారు. ఇప్పటికే అనేక కమిటీలో చోటు సంపాధించుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరో సారి మంచి అవకాశం లభించింది. ఎన్నికల మేనిఫెస్టో కమిటీలో ముగ్గురికి స్థానం లభించింది. సీనియర్ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న సంభాని చంద్రశేఖర్, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న పోట్ల నాగేశ్వరరావు కు మేనిఫెస్టో కమిటీలో సభ్యులుగా ఏఐసీసీ నియమించింది. దీంతో ఆయా నాయకుల అనుచరులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోట్ల నాగేశ్వరరావు, సంభాని చంద్రశేఖర్ లకు శు భాకాంక్షలు చెబుతున్నారు.

**పొంగులేటి శిభిరంలో ఫుల్ జోష్**

ఎవరూ ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, తన అనుచరులకు రోజురోజుకి పార్టీలో ప్రాధాన్యత పెరుగుతూ వస్తుంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యునిగా రెండు కీలక పదవులు పొంగులేటిని వరించగా, ఆయన శిబిరంలోని కీలక నేత మువ్వా విజయబాబుకు తాజాగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీలో చోటు దక్కింది. 24 మందితో కూడిన మెనిఫెస్టో కమిటీలో మువ్వాను సభ్యునిగా నియమిస్తు ఏఐసీసీ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ కమిటీ ఛైర్మన్‌గా శ్రీధర్ బాబును నియమించింది. ఖమ్మం డీసీసీబీ ఛైర్మన్‌గా పనిచేసిన మువ్వాకు రైతుల సంక్షేమానికి ఎంతగానో పాటుపడ్డారనే మంచి పేరుంది. అదేవిధంగా రాష్ట్ర రాజకీయాల్లో క్రీయాశీలక పాత్ర పోషిస్తున్న పొంగులేటి శిబిరంలోనూ ఆయన కీలక నేతగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో మువ్వాకు ఈ పదవి రావడం పట్ల అటు పొంగులేటి అనుచరులు, ఇటు మువ్వా అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ ఏఐసీసీ తనపై నమ్మకముంచి కీలక బాధ్యతల్లో నియమించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి, పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## సమస్యలను మంత్రి పువ్వాడ దృష్టికి తీసుకెళ్తా

**(కూసుమంచి-విజయం న్యూస్)**

15 ఏళ్లుగా విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు, మినిమం టైం స్కేల్ తదితర అంశాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తానని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోతుకూరు మధు తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద సమగ్ర శిక్ష జేఏసీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న రిలే నిరసన దీక్షలకు శనివారం పిఆర్టియు జిల్లా కమిటీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా మోతుకూరు మధు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరుతున్న పలు రకాల న్యాయమైన డిమాండ్లను గాంధేయ మార్గంలో ప్రభుత్వానికి నిరసన తెలుపడం అభినందనీయమన్నారు. పిఆర్‌టిఓ ఆధ్వర్యంలో మినిమం టైం స్కేల్ ఇచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఐ ఆర్ ఇప్పించేలా ప్రయత్నిస్తామని, ఎన్నికల సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మహబూబ్ పాషా, వీరస్వామి, రవి, భగవాన్, నాగరాజు, నాగేశ్వరరావు, మోతీలాల్, విజయ్, సైదమ్మ, రుద్రగిరి, సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సిసిఓలు, మెసెంజర్లు, కేజీబీవీ అకౌంటెంట్లు,



తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి :రామారావు

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు, మినిమం టైం స్కేల్ తదితర అంశాలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ట్రైబల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద సమగ్ర శిక్ష జేఏసీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న రిలే నిరసన దీక్షలకు ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ, యుటిఎఫ్ జిల్లా కమిటీ ,మండల విద్యాశాఖ అధికారుల సంఘం తో పాటు పలువురు సమగ్ర శిక్ష జేఏసీకి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగ వ్యవస్థ లేకుండా చేస్తామని చెప్పిన సీఎం చంద్రశేఖర రావు ఇచ్చిన మాట తప్పారన్నారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్, యూటీఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు భీమ్ సింగ్ బాబురావు, పారుపల్లి నాగేశ్వరరావు, షేక్ రంజాన్, బన్సీలాల్, రామ్ సింగ్ సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మహబూబ్ పాషా, వీరస్వామి, రవి, భగవాన్, నాగరాజు, నాగేశ్వరరావు, సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సిసిఓలు, మెసెంజర్లు, కేజీబీవీ అకౌంటెంట్లు, తదితరులు పాల్గొన్నారు

# మంగాపురంలో పలు కుటుంబాలకు ఎమ్మెల్యే సండ్ర పరామర్శ..

**తల్లాడ సెప్టెంబర్ 09 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం మంగాపురం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరగగా శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించినారు. ప్రమాదం జరిగిన వివరాలు అడిగి తెలుసుకొన్నారు, మంగాపురం గ్రామానికి చెందిన పరుచూరి బసవయ్య



ప్రమాదవశాత్తు జారిపడి కాలుకు దెబ్బ తగలగా ఆయనను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్,జోనల్ చైర్మన్ దిరిశాల దాసు రావు,పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,బి. ఆర్. యస్ నాయకులు ప్రత్తిగడప పెద్ద రామకృష్ణంరాజు, వరపర్ల ఉదయ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూరులో టిడిపి ఆందోళన

**ఏన్కూర్, సెప్టెంబర్ 9(విజయం న్యూస్):**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసగా మండల కేంద్రమైన ఏన్కూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరిగింది. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆంధ్రప్రదేశ్‌లో దుర్మార్గమైన పాలన కొనసాగుతుందని, రానున్న కాలంలో జగన్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని టిడిపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొనకంచి రామకృష్ణ, ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల, ఆరేం రామయ్య, తాళ్లూరి అప్పారావు, వేముల రమేష్, కోపెల రామారావు, బరపటి శ్రీను, వేణు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో బాలాజీ నాయక్ పర్యటన

**ఏన్కూరు, సెప్టెంబర్ 9(విజయం న్యూస్):**

మండల పరిధిలోని ఇమామ్ నగర్ గ్రామంతో పాటు పలు గ్రామాల్లో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్ పర్యటించారు. పంట పొలాల్లోకి వెళ్లి రైతుల, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి వారికి వివరించారు. నాణ్యమైన ఎరువులు, మందులు అందుబాటులో ఉండేలాగా పార్టీ చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ మాలోతు నరసింహారావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూరమ్మకు కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ నివాళి

**తల్లాడ సెప్టెంబర్ 09 (విజయం న్యూస్)**



తల్లాడ మండలం-నూతన్ కాల్ గ్రామానికి చెందిన నిమ్మకాయల సూరమ్మ ఇటీవలే మరణించగా శనివారం వారి స్వగృహం నందు నిర్వహించిన దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పులువేసి నివాళులర్పించిన, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో గణేషుని రవి, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్టీ విభాగం భూక్యా శివకుమార్ నాయక్, కిన్నెర శ్రీను,నిమ్మకాయల శివ, పుల్లయ్య, సురేష్, కిరణ్, కిన్నెర నాగయ్య, సుధాకర్, జుంజు కృష్ణారావు, బొల్లం శంకర్, మరేళ్ళ మల్లికార్జునరావు, జోసఫ్, పొన్నం కృష్ణయ్య, వడ్డే రామారావు, ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యం బాబు, భూక్యా బాలాజీ నాయక్, దారా రంగా, బండి రాజారావు, సుందర్ రావు, యనుముల రాము, లక్కిరెడ్డి గోపిరెడ్డి, ఎం.డి ఫైయజ్, రామిశెట్టి శ్రీనివాసరావు, ఎం.డి ఫక్రుద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్‌కు డౌన్ ఫాల్

**ప్రజల్లో కేసీఆర్ పాలనపై అపనమ్మకం పెరుగుతోంది**
**రోజురోజుకి ఆ పార్టీ గ్రాఫ్ దిగజారుతోంది**
**ఎక్కడ చూసిన హస్తం పార్టీదే హవా**
**జై కాంగ్రెస్... ఛీ బీఆర్ఎస్ అంటూ జనం చీదరించుకుంటున్నరు**
**జిల్లా కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయబాబు**
**46, 15వ డివిజన్‌లలో గడప గడపకు కాంగ్రెస్**

**(ఖమ్మం-విజయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసిన జై కాంగ్రెస్ అంటున్నారని... బీఆర్ఎస్ అంటేనే ఛీ కొడుతున్నారని ఖమ్మం డీసీసీబీ మాజీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయబాబు పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని 46, 15వ డివిజన్ లలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు మువ్వా వివరించారు. తమ పార్టీకి ఓటు వేసి ఆశీర్వాదించాలని కోరారు. ఈ సందర్భంగా మువ్వా మట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్ది ప్రజల్లో కేసీఆర్ పాలనపై అపనమ్మకం పెరుగుతోందని తెలిపారు. రోజురోజుకి ఆ పార్టీ గ్రాఫ్ దిగజారిపోతుందని విమర్శించారు. హస్తం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ప్రజలందరూ తహతహలాడు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మువ్వా తో పాటు కార్పొరేటర్ మలీదు జగన్, ఓబీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, బోడా శ్రావణ్ కుమార్, చల్లా రామకృష్ణ రెడ్డి, కాంపాటి వెంకన్న, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, శీతల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.





## నాగమ్మకు ఎమ్మెల్యే సండ్ర నివాళి

**తల్లాడ సెప్టెంబర్ 09 (విజయం న్యూస్):**

తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన అయిలూరి నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం వారి దశ దిన కార్యక్రమంకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై, వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు హార్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ఖమ్మం బిడ్డను.. భూమి పుత్రుడను

(మొదటిపేజీ తరువాయి..)

నాకు వేరే వ్యాపకం లేదు. కేవలం ఖమ్మంను అభివృద్ధి పరచడమే లక్ష్యం.. నేను ఖమ్మం బిడ్డను.. భూమి పుత్రుడను.. ఖమ్మం అభివృద్ధి కోసం పట్టుదలతో ఉన్న.. అందుకే వేల కోట్లు నిధులు తెచ్చిన. నాకు ఖమ్మం పై బాధ్యత ఉందన్నారు. బైపాస్ రోడ్డు లో నూతన బస్ స్టాండ్ తీసుకొచ్చిన ఘనత నాదేనని, ఖమ్మం ప్రజలు, చిన్న పిల్లల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం ప్రతి డివిజన్ లో సుందరమైన పార్కులు, వాకింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేసామని అన్నారు. చివరి మజిలీ కోసం బల్లేపల్లి, కాల్వొడ్డు వైకుంఠదామాలు నిర్మించి అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించామన్నారు. లకారం పార్క్, అందులో కేబుల్ బ్రిడ్జి, ఓపెన్ జిమ్ లు, ఫుడ్ స్టాల్స్, మ్యూజిక్ ఫౌంటేన్ లు ఏర్పాటు చేశామని, ఖమ్మంకు ఐకాన్ లకారం పార్క్ అయ్యిందన్నారు. ఖమ్మం లో భూముల విలువ విపరీతంగా పెరిగిపోయాయని, పక్క రాష్ట్రాలు, పక్క జిల్లాల ప్రజలు కూడా ఖమ్మం లో ఇళ్ల స్థలాలు, భూములు కొనటానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇది మనం చేసిన అభివృద్ధి, వసతులు, సౌకర్యాల కారణమేనని, ఎవరు ఇక్కడ తట్టెడు మన్ను పోయలేదన్నారు. అభివృద్ధి ని మధ్యలో అపడం మనకు మంచిది కాదు.. ప్రస్తుతం కొనసాగుతున్న పనులు విజయవంతం గా పూర్తి కావాలన్న, మరింత అభివృద్ధి జరగాలన్న మళ్ళీ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. డాక్టర్ .కుతుంబాక శ్రీరాం అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో సాంబశివ రెడ్డి, మద్దినేని వెంకటరమణ, కుతుంబక బస్వనారాయణ, గరికపాటి వేంకటేశ్వర రావు, నెల్లూరి చంద్రయ్య, చేకూరి సత్యం బాబు, ఎపూరి మధుసుధన్, పోట్ల శ్రీకాంత్, మిక్కిలినేని విజయ్ కుమార్, బత్తుల మురళి, సిరిపురపు సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## రూ.7.40 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ.

ఖమ్మం ప్రధాన రహదారి నుండి 15వ డివిజన్ పుట్టకోట వరకు సుడా నిధులు రూ.7.40కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్ నిర్మాణ పనులకు పుట్టకొట నందు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ రావూరి కరుణ, కురాకుల వలరాజ్, ఆంధ్ర బ్యాంక్ ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ భీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మున్సిపల్ ఎస్ఈ రంజిత్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, నాయకులు సంక్రాంతి నాగేశ్వరరావు, సైదుబాబు తదితరులు ఉన్నారు.

# 16వేల పోడు పట్టాలిచ్చిన మొగోడేవ్వరైనా ఉన్నారా..?



అది సీఎం కేసీఆర్ మాత్రమే ఇచ్చారు.. కొన్ని ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఏం చేసింది. మీరేం చేశారు..? అంటూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై, ఆ పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించి రూ.35.40కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పినపాక నియోజకవర్గం బూర్గంపాడు లో ఆర్ఎంఎస్ఏ నిధులు రూ.2.70 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రభుత్వ విప్ రేగ కాంతా రావు ప్రారంభించారు. బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అవరణలో డీఎంఎఫ్టీ నిధులు రూ.2.70 కోట్లతో నిర్మించనున్న నూతన భవనం, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మణుగూరు శివారు హనుమాన్ టెంపుల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రథంగుట్ట అర్బన్ పార్క్ ను ప్రారంభించారు. అనంతరం పార్క్ అవరణంలో మొక్కలు నాటారు. మణుగూరులోఎస్డీఎఫ్ నిధులు రూ.5 కోట్లతో టీఎస్ ఆర్టీసి నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మణుగూరు పురపాలక సంఘం పరిధిలో ఎస్డీఎఫ్ నిధులు రూ.25 కోట్లతో నిర్మించనున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, సీసీ రోడ్స్, సీసీ డ్రైన్స్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

### రేగా బుల్లెట్ మాదిరి ఉన్నాడు: మంత్రి పువ్వాడ

మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కల్యాణ మండపంలో ప్రభుత్వ విప్ రేగ కాంతారావు అధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ పినపాక ఎమ్మెల్యే బుల్లెట్ మాదిరి ఉన్నాడు.. పని చేసే ఎమ్మెల్యే దొరకడం పినపాక నియోజకవర్గ అదృష్టమని అన్నారు. తన సమయం మొత్తం కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తున్నాడని, నాకు వ్యక్తిగతంగా బాగా తెలుసని అన్నారు. సెక్రటేరియట్ లో చూస్తూనే ఉంటానని పేర్కొన్నారు. ఆర్టీసి నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఎస్డీఎఫ్ నిధుల నుండి రూ.5 కోట్లు వెచ్చించడం మంచి విషయమన్నారు. ప్రజా రవాణా, ప్రజల



అస్తి, పౌర సేవల కోసం, మణుగూరు అభివృద్ధి కోసం రూ.25 కోట్లు కేటాయించడం వారికే సాధ్యమైందన్నారు. దండాలు పెట్టుకుంటు.. తల నిమురుకుంటు.. మెడ వంకర పేట్టి కౌగిలించుకుంటే జరిగుతదా అభివృద్ధి.. కష్టపడితే జరుగుతుందని అభివృద్ధి అని పొంగులేటిని ఉద్దేశించి ఆరోపణలు చేశారు. నిధుల వేట కోసం రేగ కాంతారావు నిత్యం తిరుగుతారని, అలాంటి మంచి ఎమ్మెల్యే ఉండటం మీ అదృష్టమని అన్నారు. ఇలాంటి వాళ్ళను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంను తెచ్చుకోవాలని, లేకపోతే ప్రజలను దోచుకునే రాజ్యం వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బ్యాటరీ ఛార్జింగ్ ఏ ఉండదని, అది ఏనాడో ఎప్పుడో తుప్పుపట్టిపాయిందన్నారు. తుప్పుపట్టిన బ్యాటరీ పనిచేస్తుందా..? పనిచేసేందుకు కొందరు దొంగప్రేమలను చూపిస్తూ కష్టపడుతున్నారని, కానీ తుప్పుపట్టిన బ్యాటరీకి ఎంత ఖర్చు చేసిన చెరువులో పోసిన పన్నీరే అవుతుందన్నారు.

### కరోనా సమయంలో కాంగ్రెస్ ఎక్కడుంది..? : మంత్రి

కరోనా సమయంలో మీరేం చేశారు..? గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్తాం. మేం పనిచేశామని. బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసింది..బీఆర్ఎస్ కార్యకర్తలు తమకు తోచిన రీతిలో పని చేశారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు 16వేల మందికి పోడు భూములు పట్టాలు ఇచ్చినం.. కేసీఆర్ ఇచ్చారు. కొన్ని ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఏం చేసింది. మీరేం చేశారని ప్రశ్నించారు. గోదావరి వరదలు వచ్చాయి.. ప్రజల ప్రాణాలు ఒక్క ప్రాణం అంటే ఒక్క ప్రాణం పోకుండా కంటికిరెప్పలా కాపాడుకున్నాం. గోదావరి అటువైపు నేను .. ఇటు వైపు రేగ కాంతారావు వరదల్లో పని చేశాం. ప్రజలకు అండగా నిలబడ్డామని గుర్తు చేశారు. వరదల సమయంలో కాంగ్రెస్ ఎక్కడుందని ప్రశ్నించారు. ప్రజలకు మీరేం చేశారు..? ఇక్కడ నిద్రపోయారు చెప్పాలని నిలదీసే ప్రయత్నం చేశారు. అలాంటి వాళ్ళను మనం గెలిపించుకోవాలా..? మనకు పని చేసే వారినే మనం గెలిపించుకోవాలో ప్రజలు తెల్చుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఅర్ మన జిల్లా రైతాంగం కోసం, ప్రజల కోసం రూ.13వేల కోట్ల రూపాయల సీతారామ ప్రాజెక్ట్ ను తీసుకొచ్చి లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్ట్ తెచ్చారని అన్నారు. మనం కేసీఅర్‌కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5సీట్లు, ఖమ్మం జిల్లా లోని 5 సీట్లు గెలిపించుకుని కేసీఆర్‌కి కనుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈసారి మనం మన పార్టీ నీ గెలిపించుకోవాలని కోరారు.

# జగన్ రెడ్డి కళ్ళలో ఆనందం కోసమే చంద్రబాబు అరెస్ట్...?

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు
## ఖమ్మం అంబేద్కర్ సెంటర్లో తెలుగుదేశం ధర్నా, రాస్తారోకో..!

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై తెలుగు తమ్ముళ్లు భగ్గుమన్నారు. చంద్రబాబు నాయుడు ను అర్ధరాత్రి అక్రమ అరెస్టు చేయడంపై ఖమ్మం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా, పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డుకి ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా లి తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం కోసమే ఏపీ సిఐడి పోలీసులు చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని విమర్శించారు. ఆర్థిక నేరాలలో చిక్కుకొని 16 నెలలు చిప్పకూడుతున్న జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును జైలు పాలు చేయాలనే నేపంతో కుట్రలకు తెర లేపారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలలో విశ్వాసం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి



బెదిరింపులు, దౌర్జన్యం ,అక్రమ అరెస్టులతో పాలన కొనసాగిస్తున్న విషయం యావత్ ప్రజానీకం గమనిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో రోజు రోజుకు చంద్రబాబునాయుడు గారి పై విశ్వాసం, తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని ,జగన్మోహన్ రెడ్డి జరగబోయే ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో అరెస్టులకు పురమాయిస్తున్నాడని విమర్శించారు. అంతకుముందు జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ,అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డే%శీ%.విజయ్ రాష్ట్ర కార్యదర్శి నాగళ్ళ మురళి , ఖమ్మం పార్లమెంటు అధికార ప్రతినిధి బీవీ రాఘవులు ఖమ్మం నగర నాయకులు నల్లమల రంజిత్, ప్యారిస్ ఎంకన్న, గుండ పిన్ని నాగేశ్వరావు, బడే సాహెబ్, ఎర్నం జేమ్స్, మేకల సత్యవతి తాటిశెట్టి స్వాతి, రంగు శెట్టి మంగమ్మ, శౌలం స్వాతి ,ఝాన్సీ తలపనేని జయరాం, పెద్దినేని రామారావు ,గౌర్రె ముచ్చు రాజు సత్యనారాయణ మంకెన శీను చావా కోటేశ్వరరావు అ తదితరులు నాయకులు పాల్గొన్నారు

### చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించిన ఖమ్మం నగర కమ్మ సంఘం

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును ఖమ్మం నగర కమ్మ సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సంఘం బాధ్యులు వల్లభనేని రామారావు ఓ ప్రకటన విడుదల చేశారు. అపారమైన రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును అరెస్ట్ చేసిన తీరు దారుణంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టం ప్రకారం ఎవరినైనా అరెస్టు చేస్తున్నపుడు ఒక సహేతుక కారణం ఉండాలని రాజ్యాంగపరమైన పలు విధివిధానాలను తప్పక పాటించాలని లేకపోతే అది కక్ష సాధింపు చర్యగానో, వికృత మనస్తత్వాన్ని సంతృప్తి పరుచుకోవడం కోసమేనని భావించాల్సి వస్తుందన్నారు. చంద్రబాబు ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.